**కావలెను**

పలనాడు జ్యోతి తెలుగు పత్రికలో పనిచేయుటకు జిల్లా ఇన్‌చార్జ్‌లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను

ఎడిటర్, రామిశెట్టి శ్రీనివాసరావు
సెల్ : 8555001028
పలనాడుజ్యోతి ఏపి స్టేట్ కో-ఆర్డినేటర్
ఎం. భవాని ప్రసాద్
సెల్ : 7730833886

ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199

# పలనాడు జ్యోతి

అక్షరమే ఆయుధంగా...

తెలుగు దినపత్రిక

**కావలెను**

పలనాడు జ్యోతి తెలుగు పత్రికలో పనిచేయుటకు నియోజకవర్గ ఇన్‌చార్జిలు, మండల రిపోర్టర్లు కావలెను

ఎడిటర్, రామిశెట్టి శ్రీనివాసరావు
సెల్ : 8555001028
పలనాడుజ్యోతి ఏపి స్టేట్ కో-ఆర్డినేటర్
ఎం. భవాని ప్రసాద్
సెల్ : 7730833886

సంపుటి : 02 సంచిక :107 ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు, శనివారం.08.03.2025 పేజీలు :8, వెల : రూ.4

## గోవింద నామ స్మరణతో మార్మోగిన దేవరం పాడు

### నేతి వెంకన్న స్వామి కళ్యాణం చూసేందుకు పోటెత్తిన భక్త జనం

### హుండీ ఆదాయం రూ 10,97,573



















రాజుపాలెం, పలనాడు జ్యోతి : పలనాటి తిరుమల గా ప్రసిద్ధిగాంచిన నేతి వెంకన్న స్వామీ రెండు శనివారం తిరునాళ్ల అత్యంత వైభవంగా జరిగింది. స్వామివారి కల్యాణ సందర్భంగా ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. తోలత ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో శ్రీకృష్ణదేవరాయలకు స్వాగతం పలికారు. వేద పండితుల ఆధ్వర్యంలో శ్రీదేవి భూదేవి సమేత నేతి వెంకన్న స్వామి కళ్యాణాన్ని భక్తులు వీక్షించారు గోవిందా గోవిందా నామస్వరముతో ఆలయం మారుమోగింది, స్వామివారి కల్యాణాన్ని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు సత్తెనపల్లి తెదేపా నాయకులు బి నాగేశ్వరరావులు స్వామివారికి పట్టు వస్త్రాల సమర్పించారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి సురేష్ తిరుణాల సందర్భంగా భక్తులకు మంచినీటి సదుపాయం, చలవ పందిళ్లు ఏర్పాటు చేశారు. రెండో శనివారం స్వామివారి హుండీ ఆదాయం రూ 10 ,97, 573 రూపాయలు వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి సురేష్ తెలిపారు. అష్టోత్తరం ద్వారా రూ 16,740

తలనీలాల ద్వారా 14,000
సేకర దర్శనం ద్వారా 1,44,150
స్పెషల్ దర్శనం ద్వారా49,260
విరాళం ద్వారా 1,00,800
కళ్యాణం ద్వారా 10,044
లడ్డు ప్రసాదం ద్వారా1,08,360

హుండీ ద్వారా 6,54,219 రూపాయలు వచ్చినట్లు తెలిపారు. రెండవ శనివారం సందర్భంగా మహిళా భక్తులు తెల్లవారుజాము నుండి స్వామివారిని దర్శించుకునేందుకు భారీగా తరలివచ్చారు స్వామివారికి పొంగలి పొంగించి నైవేద్యం సమర్పించి ముక్కులు చెల్లించుకున్నారు. తిరునాళ్లలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఎస్పై వేణుగోపాల్ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.